



# కరపత్రం

SINCE 2014

బుధవారం ఆగస్ట్ 26, 2026 | సంపుటి : 2 | సంచిక : 315 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## మూసీ ఫేజ్-2కు త్వరగా
# టెండర్లు పిలవాలి

- మూసీ ప్రాజెక్టు ఫేజ్--2కు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.
- మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని సూచించారు.
- కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని ఆదేశించారు.
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని సూచించారు.
- టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.
- మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం పేర్కొన్నారు.
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలని ఆదేశించారు.
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలని సూచించారు.

హైదరాబాద్:
మూసీ ప్రాజెక్టు ఫేజ్-2కు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని, కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని ఆదేశించారు. టీడీఆర్‌పై ప్రతివారం సమీక్ష జరగాలన్నారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలని సీఎం సూచించారు.

## కొండా సురేఖపై చర్యలకు
# రంగం సిద్ధం!

- మంత్రి కొండా సురేఖపై చర్యలకు క్రమశిక్షణ కమిటీ సిఫారసు
- టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌కు 6 పేజీల నివేదిక
- పదేపదే తప్పులు చేస్తున్నారు.. పార్టీకి నష్టం జరుగుతుందని కమిటీ వ్యాఖ్య
- కుటుంబ సభ్యుల వ్యాఖ్యలను నియంత్రించలేకపోతున్నారంటూ కమిటీ అభ్యంతరం
- నివేదిక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డితో మల్లురవి భేటీ
- పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాల్సిందే: రేవంత్‌రెడ్డి
- కుమార్తె సుస్మితా పటేల్ వ్యాఖ్యలతో కొత్త వివాదం
- వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదన్న కొండా సురేఖ
- అయినప్పటికీ చర్యలకే కమిటీ మొగ్గు

2లో..



హైదరాబాద్:
సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో క్రమశిక్షణ కమిటీ మంత్రిపై చర్యలకు సిఫారసు చేసింది. ఈ రోజు (మంగళవారం) టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌కు ఆరు పేజీల నివేదికను అందించింది. నివేదికలో.. "కొండా సురేఖ పదే పదే తప్పులు చేస్తున్నారు. గతంలో కూడా కీలక వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. కుటుంబసభ్యులను కంట్రోల్ చేయలేకపోతున్నారు. సురేఖపై చర్యలు తీసుకోకపోతే పార్టీకే నష్టం" అని తెలిపింది.
మరికాసేపట్లో సీఎం రేవంత్ రెడ్డితో మల్లురవి భేటీ కానున్నారు. సీఎం రేవంత్‌ను కలిసి నివేదికలోని అంశాలు వివరించనున్నారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ ఏ నిర్ణయం తీసుకోనుందా అని ఉత్కంఠ నెలకొంది. కాగా ఈ అంశంపై ఇదివరకే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'కొండా సురేఖ అంశం క్రమశిక్షణా కమిటీ పరిధిలో ఉంది. పార్టీ అంతర్గత అంశాలపై మీడియా ముఖంగా మాట్లాడను. తీసుకునే నిర్ణయాలకు మేము అందరం కట్టుబడి ఉన్నాం. ఆ నిర్ణయాన్ని అందరూ అంగీకరించాల్సిందే' అని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కమిటీ సైతం మంత్రిపై చర్యలకు సిపారసు చేసింది.



## 5 రాష్ట్రాల ఎన్నికల వేళ
# బీజేపీకి డబుల్ ఛాలెంజ్

- రిజర్వేషన్లపై మళ్లీ వేడెక్కిన రాజకీయం
- అగ్రవర్ణాలు ఓ వైపు.. దళిత, ఓబీసీలు మరోవైపు
- రిజర్వేషన్లపై విపక్షాల పోరాటం ముమ్మరం
- 2024 ప్రభావంతో బీజేపీకి మరోసారి టెన్షన్
- అగ్రవర్ణాలు, దళిత-ఓబీసీలను సంతృప్తిపరచడం కష్టమే

2లో

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, మణిపూర్, గోవా అసెంబ్లీ ఎన్నికల వేళ రిజర్వేషన్ల అంశం మరోసారి రాజకీయంగా వేడెక్కింది. ఓబీసీ జనగణన, రిజర్వేషన్ల పరిధి పెంపునకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ వంటి విపక్షాలు మద్దతు ఇస్తుండగా, అగ్రవర్ణాల వర్గాలు రిజర్వేషన్లలో మార్పులు చేయాలని, అవసరమైతే వాటిని రద్దు చేసి ఆర్థిక ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి.



## దీక్ష విరమింపజేసిన
# రాంచందర్ రావు

హైదరాబాద్:
రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు దీక్ష విరమింపజేశారు. రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ నిమ్మరసం ఇచ్చి ఆయనతో దీక్ష విరమింపజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ..బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఫీజు బకాయి -బీజేపీ లడాయి పేరుతో నిరాహార దీక్ష చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన (మంగళవారం) దీక్ష విరమింపజేశారు.
కాగా నిన్నటి నుంచి ఎటువంటి ఆహారం తీసుకోకపోవడంతో రాంచదంర్ రావు ఆరోగ్యం క్షీణించిందన వైద్యులు తెలిపారు. బీపీ డౌన్ అయిందంటున్న గ్లూకోజ్ ఎక్కించుకోవాలి అంటూ రాంచందర్ రావుకి వైద్యులు సూచన చేశారు. అయినప్పటికీ రాంచందర్ రావు దీక్ష కొనసాగించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో దీక్ష విరమింపజేశారు.

## మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?: కిషన్‌రెడ్డి

- » భారత వ్యతిరేకితో భేటీకి కారణమేంటి?
- » రేవంత్ అమెరికా పర్యటనపై కిషన్‌రెడ్డి విమర్శలు
- » కేంద్ర అనుమతి లేకుండానే పర్యటన: కిషన్‌రెడ్డి
- » విదేశీ పర్యటనకు రాజకీయ రంగు పులమొద్దు: కిషన్‌రెడ్డి

ఢిల్లీ:
అమెరికా పర్యటన అంశంలో కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియాలో సమావేశంలో ఆయన మాట్లాడారు.



2లో..



2లో

## పోలీసులు, విద్యార్థుల మధ్య ఘర్షణ..
# బిహార్‌లో ఉద్రిక్తత

బిహార్‌లో విద్యార్థుల నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) 70వ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ.. దానిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు రోడ్డెక్కారు. పట్నాలోని గాంధీ మైదాన్ నుంచి సీఎం సమ్రాట్ చౌధరీ నివాసం వైపు ర్యాలీ చేపట్టారు.

## హైదరాబాద్‌లో 12 మంది
# నకిలీ వైద్యుల అరెస్ట్

హైదరాబాద్:
నకిలీ ధ్రువపత్రాలతో వైద్యులుగా చలామణి అవుతోన్న 12 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో



ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 12 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని పెద్ద ఎత్తున సెలైన్ బాటిళ్లు, బీపీ పరికరాలు, సర్జికల్ కత్తెరలు మందులను స్వాధీనం చేసుకున్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించేవరకు భాజపా పోరాటం: ఎంపీ ఈటల

- » 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు
- » ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- » విద్యార్థుల కోసం 48 గంటల దీక్షకు బీజేపీ మద్దతు
- » న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం

02

హైదరాబాద్:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు.



## "సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు"

హైదరాబాద్:
రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం--పునర్నిర్మాణం, అటవీ అనుమతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ అవసరాల కోసం దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. (మంగళవారం )జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



మిగతాది 2లో

# కొండా సురేఖపై చర్యలకు రంగం సిద్ధం!

మొదటిపేజీ తరువాయి

### అసలు వివాదం ఏంటి?

ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ అభ్యంతకరంగా మాట్లాడారు. 'సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సంస్కృతి అబ్బలేదు. టీడీపీ నుంచి వచ్చిన వారిపై ప్రేమ కురిపిస్తున్నారు. రాష్ట్రంలో పచ్చ కాంగ్రెస్ మాత్రమే నడుస్తోంది. అచ్చ కాంగ్రెస్‌కు స్థానం లేకుండా చేస్తున్నారు. ఎప్పుడూ ఏం మాట్లాడతారో సీఎంకు తెలియదు. సంగారెడ్డికి వెళ్లినపుడు జగ్గారెడ్డి విషయంలో అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పిన సీఎం.. పరకాలలో రేవూరి ప్రకాశ్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఎలా కోరతారు' అని ప్రశ్నించారు

ఎమ్మెల్యే టికెట్లు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తుంది తప్పితే సీఎం కాదన్నారు. తాము కాంగ్రెస్ అధిష్టానాన్ని, సోనియా, రాహుల్, ప్రియాంకలను గౌరవిస్తామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ సభ్యులు ఎవరూ ఆనందంగా లేరన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని మరియపురం శివారులోని ఎస్‌ఎస్ గార్డెన్స్‌లో కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా ఆమె మాట్లాడారు.

### కొండా సురేఖ వివరణ

కాగా ఈ వివాదంపై ఇదివరకే కొండా సురేఖ వివరణ ఇచ్చారు. ఈ మేరకు అధికారిక లేఖను విడుదల చేశారు. ఆ లేఖలో మంత్రి స్పందిస్తూ.. 'సుష్మిత చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలు. వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు. ఒక స్వతంత్ర వ్యక్తిగా ఆమె తన అభిప్రాయాలను పంచుకున్నారు. అంతేకానీ ఆ వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలిని చేయడం సమంజసం కాదు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా నియమావళిపై నాకు పూర్తి గౌరవం ఉంది. ఈ నేపథ్యంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ నాకు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలి'అని కొండా సురేఖ కోరారు. అయినప్పటికీ క్రమశిక్షణ కమిటీ ఆమెపై చర్యలకే సిపారసు చేసింది.

# మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

"కేంద్రం అనుమతి రాకుండానే రేవంత్‌రెడ్డి ఆదరాబాదరాగా అమెరికా పర్యటన చేపట్టారు. అర్హతలేని వ్యక్తులను సీఎం తన పర్యటనలో కలవాలని నిర్ణయించుకున్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. యూఎస్ పర్యటనపై రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. విదేశాంగశాఖ అనుమతి ఇవ్వకపోవడానికి రాజకీయాలు ఆపాదించడం సరికాదు. 2005లో గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు అమెరికా పర్యటనను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది. గతంలో మరి కొందరు సీఎంల విదేశీ పర్యటనలకూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. సొంత పార్టీ సీఎంలకు కూడా అనుమతి ఇవ్వని సందర్భాలు ఉన్నాయి. విదేశాల్లో మన సీఎంలు ఎవరిని కలుస్తారు.. వాటితో దేశానికి ఏం ప్రయోజనం అనేది విదేశాంగశాఖ పరిశీలిస్తుంది.

మన దేశ విదేశాంగ విధానాన్ని బట్టే కేంద్రం అనుమతి ఇస్తుంది. పాక్‌కు అనుకూలంగా ఉంటూ మన దేశంపై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మమ్దానీ. భారత ప్రధాని మోదీని ఆయన గతంలో దూషించారు. న్యూయార్క్‌లో హిందువులు నిర్వహించుకునే పండుగలపై ఆంక్షలు విధించారు. అలాంటి వ్యక్తిని కలవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. భారత వ్యతిరేకితో రేవంత్ భేటీ ఎందుకు? కేవలం పరిపాలనా పరమైన కారణాలతోనే విదేశాంగశాఖ రేవంత్ పర్యటనకు అనుమతి ఇవ్వలేదు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తన స్థాయికి తగిన వారితో చర్చించాలి. విదేశాలకు సీఎం వెళ్లకుండా కూడా పెట్టుబడులు సాధించవచ్చు. అధికారులను పంపించి కూడా పెట్టుబడులు, ఒప్పందాలు సాధించవచ్చు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# పోలీసులు, విద్యార్థుల మధ్య ఘర్షణ.. బిహార్‌లో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి

బారికేడ్లను దూకిన విద్యార్థులను పోలీసులు నిలువరించేందుకు యత్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. జల ఫిరంగులను ప్రయోగించారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

పోటీ పరీక్షలు, నియామకాలకు సంబంధించిన వివిధ డిమాండ్లపై పట్నాలో విద్యార్థులు, ఉద్యోగార్థులు కొన్ని రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ర్యాలీ నిర్వహించారు. సంబంధిత డిమాండ్లపై సోమవారమే విద్యార్థి ప్రతినిధులతో అధికారులు చర్చలు జరిపారు. అయితే.. ముఖ్యమంత్రి లేదా విద్యాశాఖ మంత్రితో చర్చలకు అనుమతించాలని విద్యార్థి ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ పరిణామాల నడుమ.. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు 'విద్యార్థి సహయోగ శిబిరం' పేరుతో నెలవారీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. ప్రతి నెలా నాలుగో మంగళవారం విద్యాసంస్థల్లో ఈ శిబిరాలను నిర్వహిస్తామని, విద్యార్థులు తమ సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేసే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. అదేవిధంగా 1100 హెల్ప్‌లైన్ నంబరు ద్వారా ఫిర్యాదులను నమోదు చేయొచ్చని తెలిపారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించేవరకు భాజపా పోరాటం: ఎంపీ ఈటల

మొదటిపేజీ తరువాయి

సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లు.. ఫైనల్ బిల్లులు విడుదల

హైదరాబాద్:



తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఫైనల్ బిల్లులు విడుదల అయ్యాయి. మార్చి వరకు ఇళ్లు పూర్తయిన 16 వేల లబ్ధిదారులకు బిల్లులను అధికారులు విడుదల చేశారు. రూ.185 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. కేంద్ర నిధులు రాకపోవడంతో రాష్ట్ర నిధుల నుంచి చెల్లింపు చేసింది. ఎల్లుండి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయి.

# 5 రాష్ట్రాల ఎన్నికల వేళ బీజేపీకి డబుల్ ఛాలెంజ్

ఈ నేపథ్యంలో బీజేపీకి అటు అగ్రవర్ణాలను, ఇటు దళితులు, ఓబీసీలను ఒకేసారి సంతృప్తిపరచడం కష్టంగా మారింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగం, రిజర్వేషన్ల అంశం బీజేపీకి నష్టం కలిగించిన నేపథ్యంలో ఇప్పుడు అదే అంశం మరోసారి పార్టీకి రాజకీయంగా ఇరుకునపెట్టే పరిస్థితిగా మారింది.

కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ సహా విపక్షాలు కులగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలని, రిజర్వేషన్ల పరిధిని పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు అగ్రవర్ణ వర్గాలకు చెందిన యువత, సామాజిక సంస్థలు రిజర్వేషన్ వ్యవస్థలో మార్పులు చేయాలని, అవసరమైతే దాన్ని తొలగించి ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నాయి. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ప్రారంభమైన 'రిజర్వేషన్ సంస్కరణ సత్యాగ్రహం' లక్నోకు కూడా విస్తరించింది.

### బ్రజేశ్ పాఠక్‌ను కలిసిన ఆందోళనకారులు

ఈ ఉద్యమంలో పాల్గొంటున్న హర్ష్ దూబే తదితరులు ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాఠక్‌ను కలిశారు. వారి డిమాండ్లను కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వారు కుల ఆధారిత రిజర్వేషన్లను తొలగించి ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని, ఎస్సీ-ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ నిబంధన తీసుకురావాలని, ప్రస్తుత రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించాలని కోరుతున్నాయి. యూజీసీ తీసుకొచ్చిన దళిత, ఓబీసీ విద్యార్థులపై వివక్షను నిరోధించే నిబంధనలను కూడా తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

బ్రజేశ్ పాఠక్ ఆందోళనకారులతో మాట్లాడటంతో కాంగ్రెస్, ఎస్పీ, బీఎస్పీ, చంద్రశేఖర్ ఆజాద్ నేతృత్వంలోని ఆజాద్ సమాజ్ పార్టీ బీజేపీపై విమర్శలు ప్రారంభించాయి. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ రిజర్వేషన్ సంస్కరణ పేరుతో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి కూడా ఈ అంశంపై ప్రశ్నలు లేవనెత్తారు. చంద్రశేఖర్ ఆజాద్ మాత్రం రిజర్వేషన్ వ్యవస్థలో ఎలాంటి మార్పునూ అంగీకరించబోమని హెచ్చరించారు. దీంతో రిజర్వేషన్ల అంశం బీజేపీకి ఒకవైపు అగ్రవర్ణ ఓటర్ల అసంతృప్తి, మరోవైపు దళిత-ఓబీసీ ఓట్లపై ప్రభావం అనే ద్వంద్వ సవాలుగా మారింది.

### బీజేపీకి ఇది కొత్త సవాలు కాదు

రిజర్వేషన్ల అంశం బీజేపీకి కొత్త సవాలు కాదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రాజ్యాంగం, రిజర్వేషన్ల అంశాలను ప్రధానంగా ప్రస్తావించడంతో విపక్షాలు బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉందనే ప్రచారం చేశాయి. బీజేపీ ఈ ఆరోపణలను ఖండించినప్పటికీ ఉత్తరప్రదేశ్‌లో పార్టీ 29 లోక్‌సభ స్థానాలను కోల్పోయింది.

మహారాష్ట్ర, హరియాణా, బిహార్‌లోనూ ఎన్డీయేకు నష్టం జరిగింది. ఎన్నికల అనంతరం బీజేపీ సమీక్షలో రాజ్యాంగం-రిజర్వేషన్ అంశంపై విపక్షాలు నిర్మించిన ప్రచారం దళిత, ఓబీసీ ఓట్లపై ప్రభావం చూపిందనే అభిప్రాయం వ్యక్తమైంది. అంతకుముందు 2015 బిహార్ ఎన్నికల సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్లను సమీక్షించాలన్న వ్యాఖ్య కూడా బీజేపీకి రాజకీయంగా ఇబ్బంది కలిగించింది.

ఇప్పుడు బీజేపీ ముందున్న అసలు సమస్య అగ్రవర్ణ, ఓబీసీలు, దళితులను ఒకే రాజకీయ కూటమిలో కొనసాగించడం. గత దశాబ్దంలో బీజేపీ అగ్రవర్ణాలతో పాటు నాన్-యాదవ్ ఓబీసీలు, నాన్-జాటవ్ దళితులను తనవైపు తిప్పుకుని విస్తృత సామాజిక ఆధారం నిర్మించుకుంది. అయితే రిజర్వేషన్లపై అగ రవర్ణ వర్గాల డిమాండ్లకు అనుకూలంగా అడుగు వేస్తే దళిత, ఓబీసీ ఓటర్లు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఎలాంటి మార్పు చేయకపోతే సంప్రదాయ సవర్ణ ఓటు బ్యాంకులో అసంతృప్తి పెరగవచ్చు. అందుకే ఎన్నికల ముందు రిజర్వేషన్ల అంశం బీజేపీకి 2024 తరహాలో మరోసారి 'డబుల్ ఛాలెంజ్'గా మారే అవకాశముంది.

# "సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు"

మొదటిపేజీ తరువాయి

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్‌అండ్ఆర్, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ ప్రక్రియలపై సమగ్రంగా సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారని, నిధుల కొరత కారణంగా రాష్ట్రంలోని ఏ సాగునీటి ప్రాజెక్టు పనులూ నిలిచిపోకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని మంత్రి తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, ఆర్‌అండ్ఆర్, అటవీ సమస్యల పరిష్కారానికి ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం తక్షణమే సమకూర్చేందుకు సిద్ధంగా ఉంది. అధికారులు ప్రక్రియను పూర్తి చేసి టోకెన్లు సమర్పించండి. నిధులు సమకూర్చే బాధ్యత మాపై వదిలేయండని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ, ఆర్‌అండ్ఆర్, అటవీ సంబంధిత అవసరాలకు దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే తొలి విడతలో సుమారు రూ.1,056 కోట్లు, అనంతరం మరో రూ.1,500 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. భూసేకరణ, ఆర్‌అండ్ఆర్, అటవీ సంబంధిత పెండింగ్ ప్రక్రియలను రాబోయే నెల నుంచి నెలన్నర వ్యవధిలో గణనీయంగా పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన ప్రతిపాదనలు, అవార్డులు, టోకెన్ల ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

"మీరు ప్రక్రియ పూర్తి చేయండి... టోకెన్లు సమర్పించండి. డబ్బులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది. నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు" అని మంత్రి స్పష్టం చేశారు. పీడీ ఖాతాలో కాదు...ప్రభుత్వం నిధులు విడుదల చేసి జిల్లా ఖాతాలకు పంపించడంతోనే బాధ్యత పూర్తయినట్లు భావించరాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. డబ్బులు కలెక్టర్ పీడీ ఖాతాలోనో, మరో ప్రభుత్వ ఖాతాలోనో ఉండిపోతే నిధులు విడుదల చేసిన ప్రయోజనం ఏముంటుంది? భూమి కోల్పోయిన రైతు, నిర్వాసిత కుటుంబం చేతికి పరిహారం చేరినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు" అని స్పష్టం చేశారు.

జిల్లా, భూసేకరణ కార్యాలయాలకు చేరిన నిధులను అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు వెంటనే బదిలీ చేయాలని ఆదేశించారు. భూసేకరణలో ప్రభుత్వ విజయాన్ని ఖాతాల్లో ఉన్న నిధులతో కాకుండా భూములు కోల్పోయిన వారికి వాస్తవంగా అందిన పరిహారంతోనే కొలుస్తామని స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు 40 వేల ఎకరాల భూసేకరణ అవసరమవుతుందని, ఇందుకు సుమారు రూ.6,150 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,000 కోట్లకు పైగా నిధులు వివిధ భూసేకరణ కార్యాలయాలు, జిల్లా ఖాతాల్లో వివిధ దశల్లో ఉండి పంపిణీ కావాల్సి ఉందని సమీక్షలో వెల్లడైంది.

### రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణకే కేటాయించండి

ప్రతి జిల్లా కలెక్టర్ రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణ పురోగతిని వ్యక్తిగతంగా సమీక్షించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, భూసేకరణ అధికారులు, నీటిపారుదల ఇంజినీర్ల మధ్య తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.చీఫ్ ఇంజినీర్లు కూడా తమ బాధ్యతను కేవలం సాంకేతిక అంశాలకే పరిమితం చేసుకోకుండా, భూసేకరణ నుంచి ఆర్‌అండ్ఆర్, అటవీ అనుమతుల వరకు ప్రతి అంశంలో చొరవ చూపాలని సూచించారు.

అవార్డులు పూర్తయిన వెంటనే మ్యూటేషన్, ఎన్‌కంబ్రెన్సుల తొలగింపు, సేకరించిన భూమిని అధికారికంగా నీటిపారుదల శాఖకు అప్పగించడం వంటి ప్రక్రియలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను ఆదేశించారు.

# తెలంగాణలో పెట్టుబడులు.. జపాన్ కంపెనీలకు మంత్రి ఆహ్వానం

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ కంపెనీలు ముందుకు రావాలని శక్తి మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ఆహ్వానించారు. జపాన్ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తే అవసరమైన సహకారం, మార్గదర్శకత్వాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. తెలంగాణలో జపాన్ కంపెనీల పెట్టుబడులు సురక్షితంగా, లాభదాయకంగా ఉండేలా అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఒసాకాలో ఋతీవవతీ జశీఅంబ్రీఓ వ్యవస్థాపకుడు, సీఈఓ రోహిత్ రావు నిర్వహించిన 'హవజవతీఖ్స్త్రఅఅస్త్ర ×అఎఋఖఅ ఋశ్రీవత్' ఇండియా-జపాన్ వర్క్‌ఫోర్స్ రౌండ్‌టేబుల్‌లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జపాన్ వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ, విద్యా సంస్థల ప్రతినిధులతో తెలంగాణలో పెట్టుబడులు, నైపుణ్య మానవ వనరులు, ఉపాధి అవకాశాలు, టాలెంట్ మొబిలిటీపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తెలంగాణలో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలతో పాటు నైపుణ్యవంతులైన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఐటీ, ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ తదితర రంగాల్లో రాష్ట్రానికి బలమైన టాలెంట్ పూల్ ఉందన్నారు. జపాన్ కంపెనీలు




తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు కొత్త పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని కోరారు. పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు, ప్రభుత్వ సహకారం అందిస్తూ వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో సుమారు 600 ఎకరాల్లో కొత్త ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు జపాన్ సంస్థలు ఆసక్తి చూపుతున్న విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. ఇది తెలంగాణపై జపాన్ పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో మరిన్ని జపాన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. పెట్టుబడులతో పాటు తెలంగాణ యువతకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జపాన్ సంస్థలతో కలిసి పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. జపాన్‌లో పెరుగుతున్న నైపుణ్య మానవ వనరుల అవసరాలను తెలంగాణ టాలెంట్‌తో అనుసంధానం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.

తెలంగాణ యువత కొత్త దేశాలకు, కొత్త వాతావరణాలకు త్వరగా అలవాటు పడే స్వభావం కలిగి ఉంటారని మంత్రి అన్నారు. కష్టపడి పనిచేయడం, కొత్త విషయాలను వేగంగా నేర్చుకోవడం, పనిచేసే సంస్థలు, దేశాల సంస్కృతికి అనుగుణంగా మారడం తెలంగాణ యువత ప్రత్యేకతలని తెలిపారు. జపాన్ కంపెనీల అభివృద్ధికి తెలంగాణ యువత గణనీయంగా దోహదపడగలరని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 120 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. విదేశాల్లో ఉద్యోగాలకు వెళ్లే యువతకు ఆయా దేశాల భాషపై పరిజ్ఞానం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అందుకే టామ్‌కామ్ ద్వారా నైపుణ్య శిక్షణతో పాటు భాషా శిక్షణ, ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు, పని సంస్కృతిపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వారా తెలంగాణ యువత అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌లో సులభంగా ఉపాధి పొందేలా సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జర్మనీతో నైపుణ్య మానవ వనరుల రంగంలో భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుందని మంత్రి తెలిపారు. ఇటీవల జర్మనీ బృందం తెలంగాణలో పర్యటించినప్పుడు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. తెలంగాణ చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను జర్మనీ ప్రతినిధులు ప్రశంసించారని తెలిపారు. జర్మనీలో నైపుణ్య మానవ వనరులకు డిమాండ్ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో తెలంగాణ యువతకు మరిన్ని అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నైపుణ్య మానవ వనరుల నియామకం, శిక్షణ, ఉపాధి కల్పనలో జపాన్ సంస్థలతో మరింత బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. భారత్--జపాన్ సంబంధాల్లో వర్క్‌ఫోర్స్ మొబిలిటీ కీలక అంశంగా మారుతోందని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులు, అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో భారత్--జపాన్ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ రౌండ్‌టేబుల్ సమావేశం దోహదపడుతుందని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన

# అనుమతి లేని రాజకీయ పర్యటన చెల్లదు

శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి విదేశీ పర్యటనకు సంబంధించి గత కొన్ని రోజులుగా రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

**లండన్ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, కానీ అమెరికా పర్యటనకు మాత్రం క్లియరెన్స్ ఇవ్వకుండా కావాలనే అడ్డుకుందని, ఇది కేంద్రం చేస్తున్న కుట్ర అని రేవంత్ రెడ్డి గారు ఆరోపించారు.**

విద్యాసంస్థల అభివృద్ధి మరియు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి తాను వెళ్తుంటే కేంద్రం అడ్డుపడుతోందని ఆయన విమర్శించారు.

▪ అఫీషియల్ పర్యటనల ప్రోటోకాల్ మరియు నియమాల గురించి వక్రీకరణ చేస్తే రాజకీయ నాయకుల వ్యక్తిత్వం దెబ్బతింటుంది. ఈ విషయాల గురించి జియో పొలిటికల్ ఎక్స్పర్ట్ సురేష్ కొచ్చటల్ గారు టెలిఫోనిక్ ఇంటర్వ్యూలో చేసిన విశ్లేషణ ప్రకారం, విదేశీ పర్యటనల్లో పర్సనల్ పర్యటనకు మరియు అఫీషియల్ పర్యటనకు స్పష్టమైన తేడా ఉంటుంది అన్నారు.

**పర్సనల్ పర్యటన**
పెళ్లిళ్లకు లేదా వ్యక్తిగత పనులపై వెళ్తే ఎలాంటి అనుమతులు అవసరం లేదు.

**అఫీషియల్ పర్యటన** ముఖ్యమంత్రులు, మంత్రులు లేదా ప్రభుత్వ అధికారులు అధికారికంగా విదేశీ యూనివర్సిటీలను లేదా అక్కడి ప్రభుత్వ ప్రతినిధులను కలవాలనుకుంటే, కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి.

**ఇది దశాబ్దాలుగా వస్తున్న ప్రోటోకాల్.**

గతంలో జరిగిన ఇలాంటి సంఘటనలు కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను తిరస్కరించడం ఇదే మొదటిసారి కాదు.

▪ గతంలో కూడా ఇలాంటివి జరిగాయి.

**తరుణ్ గోగోయ్ అస్సాం సీఎం యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తమ సొంత పార్టీకి చెందిన అస్సాం ముఖ్యమంత్రి ఇజ్రాయెల్, అమెరికా వెళ్తామంటే అనుమతి నిరాకరించింది.**

**అర్జున్ ముండా జార్ఖండ్ సీఎం థాయిలాండ్ పర్యటనను కూడా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది.**

**భగవంత్ మాన్ పంజాబ్ సీఎం పారిస్ ఒలింపిక్స్‌లో హాకీ టీమ్‌ను ఉత్సాహపరచడానికి అధికారిక ఖర్చులతో వెళ్తామంటే కేంద్రం నో చెప్పింది.**

▪ వ్యక్తిగత కెపాసిటీలో వెళ్ళమని సూచించింది. అలాగే ఆయన యూకే, ఇజ్రాయెల్ పర్యటనలను కూడా తిరస్కరిం చారు.

**అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ సీఎం డెన్మార్క్ క్లైమేట్ సమ్మిట్‌కు, అలాగే చైనా పర్యటనకు వెళ్తామంటే క్లారిటీ లేకపోవడం వల్ల కేంద్రం అనుమతి ఇవ్వ లేదు.**

**మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ సీఎం గా క్లైమేట్ కాన్ఫరెన్స్ పర్యటనను కూడా కేంద్రం నిరాకరించింది.**

**పినరాయ్ విజయన్ కేరళ సీఎం గా గల్ఫ్ దేశాలకు ఫండ్ రైజింగ్ కోసం వెళ్తున్నప్పుడు సరైన అఫీషియల్ ఇన్విటేషన్స్ లేకపోవడం వల్ల రెండు సార్లు పర్యటనను నిరాకరించారు.**

▪ రేవంత్ రెడ్డి పర్యటనలో లోపాలు.

**యాంటీ మోదీ ప్రతినిధులతో భేటీ.**

▪ రేవంత్ రెడ్డి గారు లండన్ వెళ్ళినప్పుడు అక్కడ ఆక్స్ఫర్డ్ లేదా ఇతర విద్యాసంస్థల ఉన్నతాధికారులను కాకుండా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరియు భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడే ప్రొఫెసర్లను కలిశారని సురేష్ గారు పేర్కొన్నారు.

**మాయా టుడోర్**
Maya Tudor ఈమె కాంగ్రెస్ ఎకోసిస్టమ్‌కు దగ్గరైన మహిళ. ఇందిరా గాంధీని ప్రశంసిస్తూ పుస్తకం రాశారు.

2021 లో భారతదేశంలో ప్రజాస్వామ్యం క్షీణిస్తోంది అంటూ మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాసాలు రాశారు.




ఫైసల్ దేవ్జీ
Faisal Devji

▪ 2013 లో మోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనను లండన్ రాకుండా అడ్డుకోవాలని బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాసిన ఇంటలెక్చువల్స్ గ్రూప్‌లో ఈయన కూడా ఒకరు.

**జోహరాన్ మామదాని** Zohran Mamdani

▪ అమెరికా పర్యటనలో న్యూయార్క్ మేయర్ ప్రతినిధి అయిన ఈయన్ని కలవడానికి రేవంత్ రెడ్డి ఆఫీస్ ప్లాన్ చేసిందని సమాచారం.

▪ ఈయన తీవ్ర ఇస్లామిస్ట్, లెఫ్టిస్ట్ ఆలోచనలు ఉన్న వ్యక్తి. మోదీ అంటే నచ్చదు, పైగా డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి కూడా ఈయనకు పడదు.

▪ ఇలాంటి వారిని కలవడం వల్ల అంతర్జాతీయంగా భారత ప్రభుత్వానికి, అమెరికా ప్రభుత్వానికి మధ్య సత్సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భావించి ఉండవచ్చు.

**అంతర్జాతీయ విద్యాసంస్థల బిజినెస్ మైండ్**

రేవంత్ రెడ్డి గారు విదేశీ యూనివర్సిటీలను హైదరాబాద్ తీసుకువస్తామని చెప్తున్నారు.

కానీ హార్వర్డ్, ఎంఐటి, కేంబ్రిజ్ వంటి అంతర్జాతీయ విద్యాసంస్థలు ఉచితంగా రావు, అవి ప్యూర్ బిజినెస్ కోసం వస్తాయి.

కతర్, షార్జా వంటి దేశాలు భారీగా ఫండింగ్, ల్యాండ్, టాక్స్ బెనిఫిట్స్ ఇస్తేనే అక్కడ బ్రాంచ్‌లు పెట్టాయి.

ఒకవేళ అవి ఇండియాకు వచ్చినా ఫీజులు సామాన్యులకు అందుబాటులో ఉండవు.

**దీనిపై కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన రూట్ మ్యాప్, ఫీజ్ స్ట్రక్చర్ మరియు ఫారెన్ ఎక్స్ఛేంజ్ రిపాట్రియేషన్ వంటి వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది.**

▪ కానీ రేవంత్ రెడ్డి ఆఫీస్ ఆ హోం వర్క్ చేయలేదు.

**రేవంత్ రెడ్డి రాజకీయ విమర్శలు తప్పు**

▪ **గుజరాతీలపై వ్యాఖ్యలు**
రేవంత్ రెడ్డి గారు విమర్శలు చేసే క్రమంలో "గుజరాతీలు బిజినెస్ అంతా గుంజేసుకుంటున్నారు, మోదీ గారు కావాలనే ఆపారు" అని మాట్లాడటం పెద్ద బ్లండర్ అని తప్పు అని విశ్లేషించారు.

**దేశంలో ఇన్వెస్ట్‌మెంట్స్ పరంగా మహారాష్ట్ర నెంబర్ వన్, కర్ణాటక రెండు లేదా మూడు స్థానాల్లో ఉన్నాయి, గుజరాత్ టాప్ 10 లో కూడా లేదు.**

▪ గతంలో కేటీఆర్ గారు కేరళ నుండి కిటెక్స్ Kitex సంస్థను హైదరాబాద్ తీసుకురావడానికి ఎంతో హోం వర్క్ చేసి ఫ్లైట్ పంపి మరి తెచ్చుకున్నారు, దానికి ఒక పద్ధతి ఉంటుంది.

కేవలం రాజకీయాల కోసం గుజరాతీలను తిడితే గతంలో రాహుల్ గాంధీ "మోదీ చోర్ హై" అని కాంగ్రెస్ నష్టపోయినట్లే, ఇక్కడ కూడా నష్టం జరుగుతుంది.

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక సూచన**

▪ రాష్ట్ర అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి గారు ప్రయత్నించడం మంచి విషయమే, గతంలో చంద్రబాబు నాయుడు, వైఎస్సార్, కేసీఆర్, కేటీఆర్ అందరూ పాలసీ కంటిన్యూటీని పాటించారు.

కానీ రేవంత్ రెడ్డి గారు తదుపరి పర్యటనలకైనా కనీసం 2-3 నెలల ముందే కంప్లీట్ హోం వర్క్ చేయాలి.

▪ ఢిల్లీలో పట్టున్న తెలంగాణ చీఫ్ సెక్రెటరీ సంజయ్ జాజు గారి ద్వారా ముందే విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో మాట్లాడి, ఇన్విటేషన్ లెటర్స్, ఎజెండాను స్పష్టంగా సమర్పిస్తే ఇలాంటి అనుమతుల సమస్యలు రావు అని సురేష్ కొచ్చాటిల్ తన ఇంటర్వ్యూలో స్పష్టంగా సూచించారు.

రాజకీయ నాయకులు రాష్ట్రానికి దేశానికి సంబంధించిన పనులలో రాజకీయ ఉద్దేశాలతో ప్రకటనలో చేయకూడదు.

▪ తాత్కాలిక సంచలనం కొరకు చేసే రాజకీయ ప్రకటనలతో నాయకులకు తాత్కాలిక సంతృప్తి దొరుకుతుందేమో కానీ రాజకీయపరమైనటువంటి ఒక చెడు ముద్ర పడే అవకాశం ఉంది.

సమాచారం చేతిలో ఇమిడిపోయిన ఈ కాలంలో రాజకీయ నాయకుల మార్మిక ఉద్దేశాలు ఏవి కూడా దాగవు అనే విషయాన్ని అందరూ గుర్తించాలి..

**జాతి ప్రయోజనాల కంటే రాజకీయాలు ఎప్పుడు ముఖ్యం కాదు.**

## వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారి రెండు వరసల రహదారిగా అయ్యేంతవరకు మహా పాదయాత్ర నిర్మిస్తాం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

- ♦ వెల్దుర్తి నుండి మెదక్ వెళ్లాలంటే నరకయాతం అనుభవిస్తున్న వాహనదారులు
- ♦ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసిన రెండు వరసల రహదారిని పూర్తి చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- ♦ వెల్దుర్తి మెదక్ వరకు రెండు వరుసల రహదారిని నిర్మించేంతవరకు బి ఆర్ఎస్ నాయకులు పోరాడుతాం





కరపత్రం ప్రతినిది వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఆగస్టు 25

వెల్దుర్తి--మెదక్ రహదారి కోసం మహాపాదయాత్ర మన రోడ్డు కోసం.. మన హక్కుకోసం.మహాపాదయాత్ర వెల్దుర్తి--మెదక్ ప్రధాన రహదారి దుస్థితితో దాదాపు 40 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు నిత్యం ప్రయాణ కష్టాలు పడుతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 2021లో వెల్దుర్తి--మెదక్ రోడ్డు నిర్మాణం కోసం సుమారు 18 కోట్లు మంజూరు చేసినప్పటికీ, ఇంతవరకు రోడ్డు పనులు చేపట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెల్దుర్తి--మెదక్ రెండు వరసలగా వెంటనే మంజూరు చేసి, పనులు ప్రారంభించాలనే డిమాండ్‌తో బిఆర్ఎస్పార్టీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర నిర్వహిస్తున్నాము. వెల్దుర్తి మండల కేంద్రం నుండి మెదక్ జిల్లా కలెక్టరేట్ వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర 40 గ్రామాల ప్రజల భవిష్యత్తు కోసం..మన పిల్లల సురక్షిత ప్రయాణం కోసం..మన ప్రాంత అభివృద్ధి కోసం.మన రోడ్డు కోసం మనమంతా ఒక్కటవుదాం! వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, యువత, రైతులు, మహిళలు, విద్యార్థులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతున్నాము. రోడ్డు మన హక్కుసాధించేవరకు పోరాటం ఆగదువెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ
వెల్దుర్తిబిమెదక్బిరోడ్డు
మహాపాదయాత్ర
మనరోడ్డు బిమనహక్కు
అనే నినాదంతో పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేటి పాదయాత్రని రేపటి రెండు వెడల్పుల రహదారి ఏర్పాటు కావడానికి అందరం కలిసికట్టుగా ఉంటూ పాదయాత్రను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటసునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సారంపెల్లి మల్లారెడ్డి మృతి రైతాంగ ఉద్యమానికి తీరని లోటు..

▪ భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు

కరపత్రం ప్రతినిది వరంగల్, అక్టోబర్ 25

ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, అఖిల భారత రైతు సంఘం ఉపాధ్యక్షులు కామ్రేడ్ సారంపెల్లి మల్లారెడ్డి మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తన సంతాపం తెలిపారు. వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం, పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం, రుణమాఫీ కోసం, రైతుల సంక్షేమం కోసం జరిగిన అనేక పోరాటాలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహించారన్నారు. నేడు పాలకులు అనుసరిస్తున్న విధానాలతో వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, రైతులు వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో వారి మృతి రైతు కార్మిక ప్రజా పోరాటాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆశయాల సాధనకు అంకితభావంతో కృషి చేయడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని వెంకట్రాములు తెలిపారు.

## ఆగస్టు 27 మహాధర్నాను విజయవంతం చేయాలి

- ఉద్యోగులంతా పెద్ద ఎత్తున తరలిరావాలి: టీజీఓ అసోసియేషన్ పిలుపు

ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాకు ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీఓ) అసోసియేషన్ పిలుపునిచ్చింది. టీజీఓ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పిలుపు మేరకు మహాధర్నాలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టీజీఓ అసోసియేషన్ జలమండలి యూనిట్ ప్రధాన కార్యదర్శి చంద్రజ్యోతి కోరారు. ఉద్యోగుల సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు ఈ మహాధర్నా కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులంతా సంఘటితంగా పాల్గొని ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్య గళాన్ని వినిపించాలని విజ్ఞప్తి చేశారు. మన హాజరు మన ఐక్యతకు నిదర్శనం... మన ఐక్యతే మన హక్కుల సాధనకు బలం అనే స్ఫూర్తితో జలమండలి యూనిట్ పరిధిలోని సభ్యులు, ఉద్యోగులందరూ ఆగస్టు 27న జరిగే మహాధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలని జి.ఎస్. చంద్రజ్యోతి కోరారు.

## రాకెట్‌బాల్‌లో కోరా హైస్కూల్ బాలికల ఘన విజయం

కరపత్రం ప్రతినిది కరీంనగర్

శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాకెట్‌బాల్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో కోరా హైస్కూల్ బాలికలు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని సాధించారు. ఈ ఘన విజయంతో కోరా హైస్కూల్ బాలికలు రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికై, జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి , డైరెక్టర్లు వరప్రసాద్, రామ్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగాల సంతోష్ రెడ్డి విజేత బాలికలను అభినందించారు. డైరెక్టర్లు సింహాచలం, హరికృష్ణ గ వంగాల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, బాలికల అద్భుత విజయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థినులు, ఉపాధ్యాయులు, కోచ్‌లను అభినందిస్తూ, విద్యార్థినులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలలో కూడా బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కోరా హైస్కూల్‌కు, తల్లిదండ్రులకు , తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు ఎంపిక ఐన కోరా హైస్కూల్ బాలికలకు పాటశాల యజమాన్యం బహుమతులు ప్రధానం చేసి హృదయపూర్వక అభినందనలు తెలియచేసారు.



కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం ఆగస్ట్ 26, 2026

# ‘మిలాద్ ఉన్ నబీ” పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మొహమ్మద్ అబ్దుల్ జబ్బర్ బిల్డర్స్

- తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ జబ్బర్ తరఫున ఈద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు..

**కరపత్రం ప్రతినిది వరంగల్,ఆగస్టు 25**




మహమ్మద్ అబ్దుల్ జబ్బర్ తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మరియు మొహమ్మద్ అబ్దుల్ జబ్బర్ మైత్రి డెవలపర్స్ అండ్ బిల్డర్స్ తరఫున ఈద్ మిలాద్ ఉన్ నబీ సల్లల్లాహు అలేహి వా సల్లం శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆ దేవుని యొక్క కృపా మరియు ఆశీర్వాదాలు ప్రజల మీద ఎప్పుడు ఉండాలని మహమ్మద్ అబ్దుల్ జబ్బర్ హృదయ పూర్వకంగా కోరుకుంటూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం నడిచిన దారి మరియు ఆయనే సూత్రాలు మరియు ప్రతి ఒక్క మనిషి ఒక విలువ జ్ఞానం గురించి ప్రజలకు ఏ విధంగా తెలియజేశారు. అదే విధంగా నడుస్తూ ప్రజల నమ్మకాన్ని మరియు వాళ్లకు మంచి జీవితాన్ని ప్రసాదించే విధంగా మన జీవితాన్ని కొనసాగించాలని కోరారు. ఇందులో భాగంగా ఉరుస్ కరీం బాద్ నవీద్ బాబా సజ్జాదా నషీన్,దర్గా మషూక్-ఎ-రబ్బానీ ఉబైద్ బాబా సాహెబ్ దర్గా సజ్జాదా నషీన్ హజ్రత్ సయ్యద్ షా అలీ ఖాద్రీ అల్-జీలానీ తదితరులు ప్రజలకు ఈద్ మిలాద్ ఉన్ నబీ(సల్లల్లాహు అలైహి వసల్లం)శుభాకాంక్షలు తెలిపారు.ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)చూపిన శాంతి,సోదరభావం,మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని వారు ఆకాంక్షించారు.

# మానవత్వం, శాంతి, సమానత్వానికి ప్రతీకే మిలాద్ ఉన్ నబీ

- ప్రవక్త మహమ్మద్ (స.అ.వ.) బోధనలు యావత్ మానవాళికి మార్గదర్శకం
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హనుమకొండ జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బెగ్

**కరపత్రం ప్రతినిది హనుమకొండ, ఆగస్టు 25**

ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర పర్వదినం మిలాద్ ఉన్ నబీ – ఆగస్టు 26 సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హనుమకొండ జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బెగ్.. ముస్లిం సోదరులకు, ఓరుగల్లు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిర్జా అజీజుల్లా బెగ్ మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పవిత్ర పండుగే మిలాద్ ఉన్ నబీ అని పేర్కొన్నారు. ఈ పర్వదినం కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదని, మానవత్వం, శాంతి, కరుణ, సత్యనిష్ఠ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విశ్వమానవ




విలువలను గుర్తు చేసే ఆధ్యాత్మిక సందర్భమని అన్నారు. ప్రవక్త మహమ్మద్ బోధనలు నేటి సమాజంలో నెలకొంటున్న విద్వేషాలు, హింస, అసహనం వంటి పరిస్థితులను అధిగమించి, పరస్పర ప్రేమాభిమానాలు, సహనం, సామాజిక ఐక్యతను పెంపొందించే గొప్ప జీవన మార్గమని ఆయన వివరించారు. ప్రతి మనిషిని గౌరవించడం, బలహీనులకు అండగా నిలవడం, సత్యధర్మాలను పాటించడం, మానవ సేవనే మాధవ సేవగా భావించడం ప్రవక్త సందేశంలోని ప్రధాన సారాంశమని చెప్పారు. మతాలు వేర్వేరు అయినా మానవత్వం ఒక్కటేననే భావనతో ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ సామరస్య పూర్వక సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యువత మంచి విలువలను అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఆగస్టు 26న జరుపుకునే మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో, శాంతి, ప్రేమ, సేవాభావంతో జరుపుకోవాలని కోరుతూ.. రాష్ట్ర, ఓరుగల్లు ప్రజలందరికీ మరోసారి మిర్జా అజీజుల్లా బెగ్ హృదయపూర్వక పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రొ. హనీఫ్ బ్రదర్స్

- ప్రవక్త మహమ్మద్ (స.అ.వ.) జీవితం యావత్ మానవాళికి ఆదర్శప్రాయం
- ప్రొ. హనీఫ్ బ్రదర్స్ హానీఫ్ న్యూ క్వాలిటీ ట్రేడర్స్ – వరంగల్

**కరపత్రం ప్రతినిది వరంగల్, అక్టోబర్ 25**




మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని హానీఫ్ న్యూ క్వాలిటీ ట్రేడర్స్, వరంగల్‌కు చెందిన ప్రొ. హనీఫ్ బ్రదర్స్ ముస్లిం సోదర సోదరీమణులతో పాటు యావత్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొ. హనీఫ్ బ్రదర్స్ మాట్లాడుతూ.. ప్రవక్త హజ్రత్ మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధనలు మానవత్వం, శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, సమానత్వం వంటి విశ్వమానవ విలువలకు చిరస్థాయిగా మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమ, సహనం, సామరస్యం పెంపొందించే సందేశాన్ని మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రతి ఒక్కరికీ అందిస్తుందని అన్నారు.

మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ, సేవాభావం, పరస్పర గౌరవంతో జీవించాలని, దేశంలో ఐక్యత, సామాజిక సామరస్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని వారు ఆకాంక్షిస్తూ.. ప్రొ. హనీఫ్ బ్రదర్స్ ప్రజలందరికీ మరోసారి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీసీలకు వాటా దక్కితేనే బీపీ మండల్‌కు నిజమైన నివాళి

- బీసీల వాటా కోసం ఐక్య పోరాటం అవసరం
- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు

**కరపత్రం ప్రతినిది వరంగల్, ఆగస్టు 25**

దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాల్లో రాజ్యాంగ బద్ధమైన వాటా దక్కినప్పుడే బీపీ మండల్ ఆశయానికి నిజమైన న్యాయం చేసినట్లవుతుందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పేర్కొన్నారు. మంగళవారం బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ మండల ప్రధాన కార్యదర్శులు చెలుకల రాజు, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో నిర్వహించిన బీపీ మండల్ 108వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పాల్గొని, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, బీసీ నాయకులతో కలిసి ‘మండల్” చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గానికి చెందిన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 1979 జనవరి 1న ఏర్పాటు చేసిన



రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించి, 1980 డిసెంబర్ 31న కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించారని గుర్తు చేశారు. అయితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందన్నారు.

అప్పటి వరకు బీసీలకు కేవలం 5 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉండగా, 1990లో ప్రధాని వీ.పీ. సింగ్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత, ఆందోళనల మధ్య మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తూ 27 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. అనంతరం ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత 1992 నుంచి రిజర్వేషన్ల అమలు కొనసాగుతోందన్నారు.

మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేసినందుకే



అప్పటి కాంగ్రెస్, బీజేపీ వంటి అగ్రకుల ఆధిపత్య రాజకీయ శక్తులు వీ.పీ. సింగ్ ప్రభుత్వాన్ని కూల్చివేశాయని ఆయన ఆరోపించారు. నేటికీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, బీసీలకు ఉద్యోగాలు, రిజర్వేషన్లు దక్కకుండా చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. బీజేపీ మద్దతుతో అనిల్ మిశ్రా ప్రారంభించిన యాంటీ రిజర్వేషన్ ఉద్యమాన్ని మళ్లీ ముందుకు తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన వెంకట్రాములు, బీసీలంతా రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకమై తమ రాజ్యాంగ హక్కులు, జనాభా ప్రాతిపదికన వాటా సాధన కోసం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శైలజ, సరళాదేవి, స్వరూప, రాంబాయి, లింగమ్మ, భాస్కర్, రమేష్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# సారంపెల్లి మల్లారెడ్డి మృతి రైతాంగ ఉద్యమానికి తీరని లోటు..

- భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు

**కరపత్రం ప్రతినిది వరంగల్, అక్టోబర్ 25**



ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, అఖిల భారత రైతు సంఘం ఉపాధ్యక్షులు కామ్రేడ్ సారంపెల్లి మల్లారెడ్డి మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తన సంతాపం తెలిపారు. వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం, పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం, రుణమాఫీ కోసం, రైతుల సంక్షేమం కోసం జరిగిన అనేక పోరాటాలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహించారన్నారు. నేడు పాలకులు అనుసరిస్తున్న విధానాలతో వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, రైతులు వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో వారి మృతి రైతు కార్మిక ప్రజా పోరాటాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆశయాల సాధనకు అంకితభావంతో కృషి చేయడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని వెంకట్రాములు తెలిపారు.

# ‘మిలాద్ ఉన్ నబీ” పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి

- మానవత్వం – శాంతి సందేశమే మిలాద్ ఉన్ నబీ పర్వదినం
- కాంగ్రెస్ రాష్ట్ర నేత, జనగామ జిల్లా కాంగ్రెస్ డిసిసి కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, శ్రీనివాస రామానుజన్ విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి

**కరపత్రం ప్రతినిది బ్యూరో, ఆగస్టు 25**

ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర పర్వదినం మిలాద్ ఉన్ నబీ (ఆగస్టు 26) సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నేత, జనగామ జిల్లా కాంగ్రెస్ డిసిసి కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, శ్రీనివాస రామానుజన్ విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి ముస్లిం సోదరులకు, ఓరుగల్లు ప్రజలకు, జనగామ జిల్లా ప్రజలకు హృదయ పూర్వక పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినాన్ని స్మరించుకుంటూ జరుపుకునే మిలాద్




ఉన్ నబీ కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదని, మానవత్వం, శాంతి, కరుణ, సత్యనిష్ఠ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విశ్వమానవ విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత సందేశమని పేర్కొన్నారు. పరస్పర ప్రేమ, సహనం, సామాజిక ఐక్యతను పెంపొందించడానికి ప్రవక్త మహమ్మద్ బోధనలు దోహదపడతాయన్నారు.ప్రతి మనిషిని గౌరవించడం, బలహీనులకు అండగా నిలవడం, సత్యం, న్యాయం, సేవాభావంతో జీవించడం ప్రవక్త జీవన తత్వమని, ఈ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. మతాలు వేర్వేరైనా మానవత్వం ఒక్కటేననే భావనతో ప్రతి పౌరుడు సామరస్యాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలని, యువత నైతిక విలువలు, సేవా దృక్పథాన్ని అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపు నిచ్చారు. శాంతి, ప్రేమ, సేవాభావం, సోదరభావానికి ప్రతీకగా ‘మిలాద్ ఉన్ నబీ” నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదరులకు మరోసారి డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఆగస్టు 27 మహాధర్నాను విజయవంతం చేయాలి

**– ఉద్యోగులంతా పెద్ద ఎత్తున తరలిరావాలి: టీజీఓ అసోసియేషన్ పిలుపు**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాకు ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీఓ) అసోసియేషన్ పిలుపునిచ్చింది.

టీజీఓ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పిలుపు మేరకు మహాధర్నాలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టీజీఓ అసోసియేషన్ జలమండలి యూనిట్ ప్రధాన కార్యదర్శి చంద్రజ్యోతి కోరారు.

ఉద్యోగుల సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు ఈ మహాధర్నా కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులంతా సంఘటితంగా పాల్గొని ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్య గళాన్ని వినిపించాలని విజ్ఞప్తి చేశారు. మన హాజరు మన ఐక్యతకు నిదర్శనం... మన ఐక్యతే మన హక్కుల సాధనకు బలం అనే స్ఫూర్తితో జలమండలి యూనిట్ పరిధిలోని సభ్యులు, ఉద్యోగులందరూ ఆగస్టు 27న జరిగే మహాధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలని జి.ఎస్. చంద్రజ్యోతి కోరారు.

# కాజీపేట నూతన బస్‌స్టాండ్‌కు భూమి మార్పిడి ప్రక్రియ వేగవంతం చేయాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**కరపత్రం ప్రతినిది బ్యూరో, ఆగస్టు 25**

కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణానికి అవసరమైన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ.. మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కాజీపేట సిగ్నల్ జంక్షన్ వద్ద దక్షిణ మధ్య రైల్వేకు చెందిన భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన భూ విలువ ప్రాతిపదికన మార్పిడి చేసేందుకు రైల్వే ప్రతిపాదించిన విషయాన్ని మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. ఈ మేరకు



అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి, రైల్వేతో ప్రతిపాదిత భూముల మార్పిడికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ప్రభుత్వ భూమి లభ్యత, అనుకూలతను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో భూమి మార్పిడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులకు మార్గం సుగమం చేయాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

# బీపీ మండల్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**కరపత్రం ప్రతినిది హైదరాబాద్, ఆగస్టు 25**

బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి బీపీ మండల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీపీ మండల్ సామాజిక న్యాయానికి మార్గదర్శి, బీసీల హక్కుల సాధనకు చిరస్మరణీయ నాయకుడని పేర్కొన్నారు. మండల్ కమిషన్ సిఫారసులతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చి కోట్లాది మందికి అవకాశాలు



కల్పించాయని అన్నారు. విద్య, చైతన్యం, సంఘటిత శక్తి అనే మండల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, కుల వివక్ష నిర్మూలనతో సమానత్వ సమాజ నిర్మాణమే ఆయనకు నిజమైన నివాళి అని కుమారస్వామి పిలుపునిచ్చారు.